٢٦١٧ - [ ١٤ ] ( صحيح ) (٨٠٤/٢)

وَعَنِ ابْنِ شِهَابٍ قَالَ: أَخْبَرَنِيْ سَالِمٌ أَنَّ الْحَجَّاجَ بْنَ يُوْسُفَ عَامَ نَزَلَ بِابْنِ الزُّبَيْرِ. سَأَلَ عَبْدَ اللهِ: كَيْفَ نَصْنَعُ فِيْ الْمَوْقِفِ يَوْمَ عَرَفَةَ؟ فَقَالَ سَالِمٌ إِنْ كُنْتَ تُرِيْدُ السُّنَّةَ فَهَجِّرْ بِالصَّلَاةِ يَوْمَ عَرَفَةَ. فَقَالَ عَبْدُ اللهِ بْنُ عُمَرَ: صَدَقَ إِنَّهُمْ كَانُوْا يَجْمَعُوْنَ بَيْنَ الظُّهْرِ وَالْعَصْرِ فِيْ السُّنَّةِ. فَقُلْتُ لِسَالِمٍ: أَفَعَلَ ذَلِكَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم؟ فَقَالَ سَالِمٌ: وَهَلْ يَتَّبِعُوْنَ فِيْ ذَلِكَ إِلَّا سُنَّتَهُ؟ رَوَاهُ الْبُخَارِيُّ.

2617. (14) [2/804-దృఢం]

ఇబ్నె షిహాబ్ కథనం: సాలిమ్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ నాకు ఇలా తెలియజేసారు," 'హజ్జాజ్ బిన్ యూసుఫ్ అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్‌ను, అతని మిత్రులను హతమార్చిన సంవత్సరం, అతడు 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర)ను, " 'అరఫహ్‌లో వేచి ఉండే రోజు ఏ ఏ పనులు చేయాలి,'' అని ప్రశ్నించాడు. సాలిమ్ సమాధానం ఇస్తూ, "ఒకవేళ నీవు ప్రవక్త సాంప్రదాయాన్ని అనుసరించాలనుకుంటే 'అరఫహ్ నాడు "జుహ్ర్, 'అ'స్ర్ నమా'జులను కలిపి త్వరగా చదువు అని అన్నారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) అతని మాటను ధృవీకరిస్తూ, "ప్రవక్త (స) అనుచరులు ప్రవక్త సాంప్ర దాయాన్ని అనుస రిస్తూ 'అరఫహ్‌లో "జుహ్ర్, 'అ'స్ర్‌లను కలిపి ఒకేసారిచదివేవారు,'' అని అన్నారు. ఇబ్ను షిహాబ్ కథనం: నేను సాలిమ్‌ను ప్రవక్త (స), "ఈ రోజు ఇలాగే చేసారా," అని అడిగాను . దానికి సాలిమ్, "ప్రజలు ప్రవక్త (స) సాంప్రదాయాన్ని అనుసరిస్తూ, ఇలా చేసారు,'' అని అన్నారు. [49] (బు'ఖారీ)

## ٦- بَابُ رَمْيِ الْجِمَارِ

## 6. జమరాతుల పై కంకర్రాళ్ళు రువ్వటం

**రమ్యి జిమార్**: రమీ అంటే కంకరరాయి విసరడం. జిమార్, జమరాత్, జమ్‌రకి బహువచనాలు, అంటే నిర్ణీత స్తంభాలు. జమ్‌ర అంటే కంకరరాయి. ఎందుకంటే జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్, జమ్‌రత్ వుస్తా, జమ్‌రతుల్ ఊ'లాకు కంకరరాళ్ళు విసరడం జరుగుతుంది. అందువల్ల వీటిని కూడా జమరాత్ లేదా జిమార్ అని అంటారు. మినా మార్గ మధ్యలో ఈ మూడు ప్రదేశాలు ఉన్నాయి. ఈ ప్రదేశాల్లో [ఆదమ్ (అ) అంత] ఎత్తైన రాతి స్తంభాలు నిలబెట్టబడి ఉన్నాయి. ఈ మూడింటిని జమరాత్ లేదా జిమార్ అంటారు. ప్రతి ఒక్కదాన్ని వేర్వేరుగా జమ్‌రహ్ అంటారు. వీటిలో మక్కహ్ వైపు ఉన్న దాన్ని జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ మరియు జమ్‌రతుల్ కుబ్‌రా మరియు జమ్‌రతుల్ ఉఖ్‌రా' అంటారు. మధ్య ఉన్న దాన్ని జమ్‌రతుల్ వుస్‌తా అంటారు. మస్జిదె ఖీఫ్‌కి దగ్గర ఉన్నదాన్ని జమ్‌రతుల్ ఊ'లా అంటారు. ఈ జమరాత్‌లపై కంకరరాళ్ళు విసరడం గురించి ప్రవక్త(స) ఇలా ప్రవచించారు, "ఇబ్రాహీమ్ (అ) 'హజ్జ్ విధులను నిర్వర్తించడానికి వచ్చారు. అప్పుడు జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ వద్ద షై'తాన్ కనబడ్డాడు. ఇబ్రాహీమ్ (అ) వాడికి 7 కంకరరాళ్ళు కొట్టారు. చివరికి వాడు భూమిలో దిగబడి పోయాడు. ఆ తరువాత ఇబ్రాహీమ్ కొంత ముందుకు నడిచారు. జమరతుల్ వుస్‌తహ్ వద్ద షై'తాన్ మళ్ళీ కనబడ్డాడు. అక్కడ కూడా ఇబ్రాహీమ్ (అ) వాడికి 7 కంకర రాళ్ళు కొట్టారు, వాడు భూమిలోకి దిగబడి పోయాడు. మళ్ళీ ఇబ్రాహీమ్ (అ) ముందుకు నడిచారు. మళ్ళీ జమరతుల్ ఊ'లా వద్ద షై'తాన్ కనబడ్డాడు. ఇబ్రాహీమ్ (అ) 7 కంకర రాళ్ళు తీసుకొని కొట్టారు. మళ్ళీ షై'తాన్ భూమిలోకి దిగబడిపోయాడు. ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: "షై'తాన్‌ను కొడుతూ ఉండండి. మీ తండ్రి ఇబ్రాహీమ్ (అ) ధర్మాన్ని అనుసరిస్తూ ఉండండి. ('స'హీ'హ్ ఇబ్నె 'ఖుజైమహ్)

కొందరు రమీని తప్పనిసరిగా భావిస్తారు. మాలికీలు రమీ జమ్‌రత్ ఉఖ్‌బ 'హజ్జ్ విధుల్లో ఒక విధి, దీన్ని

---

ఉసామహ్ (ర) 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నమా'జు వేళ అయింది. నమా'జు చదువుకోండి' అని అన్నారు. ప్రవక్త (స), 'మనం ము'జ్‌దలిఫహ్ లో నమా'జు చదువుదాం,' అని అన్నారు. ఆ తరు వాత అక్కడి నుండి వాహనం ఎక్కి ము'జ్‌దలిఫహ్ వచ్చారు.

49) వివరణ-2617: హజ్జాజ్ బిన్ యూసుఫ్ రాజ ప్రతినిధుల్లో ప్రఖ్యాత దుర్మార్గుడు. ఇతడు తన కాలంలో ఒక లక్షా ఇరవై వేల మందిని కట్టివేసి చంపాడు. మక్కహ్ ఖలీఫా 'అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్‌పై దండెత్తాడు. అతన్ని అతని మిత్రులను చంపివేసాడు. అప్పుడు 'అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్ ఇతన్ని మక్కహ్ నగరానికి అధికారి (గవర్నర్) గా నియమించి, 'హజ్ సమస్యలను గురించి 'అబ్దుల్లాహ్ బిన్'ఉమర్‌ను అడిగి తెలుసుకోమని సూచించాడు. అనంతరం 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ 'హజ్జాజ్ బిన్ యూసుఫ్‌కు 'హజ్ విషయాలు నేర్పేవారు.

నిర్వర్తించక పోతే 'హజ్జ్ రద్దుచేయబడుతుంది అంటారు. (నైలుల్ అవ్‌తార్)

10వ తేదీన కేవలం జమ్‌రత్ 'ఉఖ్‌బహ్ కు రమీ చేయబడ తుంది. జమ్‌రతు వుస్‌తహ్, జమ్‌రతు 'ఊలాకు జరుగదు. మినాలో బక్రీదు (*'ఈదుల్ అ'ద్హా*) పండుగ నమా'జు చదవ బడదు. జమ్‌రత్ 'ఉఖ్‌బహ్ రమీ పండుగ రెండు రకాతులకు సరిసమానంగా భావించాలి. కంకరరాళ్ళు కొట్టే సమయం జి'ల్ 'హిజ్జహ్ 10వ తేదీ సూర్యోదయం తరువాత నుండి సూర్యుడు వాలే వరకు ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో సూర్యుడు వాలిన తర్వాత కూడా కొట్టవచ్చును. ప్రవక్త (స) మధ్యాహ్నం వేళ కంకరరాళ్ళు కొట్టారు. జాబిర్ (ర) కథనం, ప్రవక్త (స) జి'ల్ 'హిజ్జహ్ 10న జమ్‌రత్ 'ఉఖ్‌బహ్ కు కంకరరాళ్ళు కొట్టారు. తరువాతి తేదీల్లో సూర్యుడు వాలిన తరువాత. (బు'ఖారీ)

ప్రవక్త (స) ఖురైష్ యువకులను, "సూర్యుడు ఉదయించి తర్వాత కంకరరాళ్ళు కొట్టాలి. స్త్రీలు సూర్యోదయానికి ముందే కంకరరాళ్ళు కొట్టవచ్చును, ఉమ్మె సలమహ్ చేసినట్లు" అని అన్నారు. (తిర్మిజి', అబూ దావూద్)

అయితే రమీ జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ చేసినపుడు లబ్బయి'క్ ఆపివేయాలి. జమ్‌రత్ 'ఉఖ్‌బహ్‌ను వాహనంపై కూర్చొని కొట్టవచ్చు. అయితే ఇతరులకు హాని కలిగించరాదు. మిగిలిన జమరాహ్‌లను నిలబడి కొట్టటం మంచిది. కుడిచేత్తో రమీ చేయాలి. ఎడమచేత్తో రమీ చేయడం ప్రవక్త (స) సాంప్ర దాయానికి వ్యతిరేకం. రమీ చేసేటప్పుడు చంక కనబడినట్లు చేతులు ఎత్తాలి. ఇబ్నె మస్'ఊద్ జమ్‌రహ్ 'ఉఖ్‌బహ్ వద్దకు చేరి బైతుల్లాహ్‌ను ఎడమ వైపు మినాను కుడి వైపు ఉంచి 7 కంకరరాళ్ళు కొట్టారు. ప్రతిరాయితో '*అల్లాహు అక్బర్* ' అని పలుకుతూ ఉండేవారు. ఇంకా ఈ విధంగానే ప్రవక్త (స) చేసే వారని అనేవారు. ఆ వెంటనే సూరహ్ బఖరహ్ అవత రించింది. (బు'ఖారీ)

ప్రవక్త (స) జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ వరకు లబ్బయి'క్, పలికే వారు. (బు'ఖారీ)

**కంకరరాళ్ళు కొట్టే పద్ధతి:** జమ్‌రహ్ 'ఉఖ్‌బహ్ వద్దకు వెళ్ళిన తర్వాత లబ్బయి'క్ పలకడం మానివేయాలి. దాని ముందు పల్లపు ప్రాంతంలో నిలబడాలి. బైతుల్లాహ్‌ను ఎడమ వైపు మరియు మినాను కుడివైపు ఉంచి బొటన వేలి గోరుపై కంకరరాయి ఉంచి చూపుడు వేలుతో 7 కంకరరాళ్ళు వేరు వేరుగా కొట్టాలి. ఒకవేళ ఇలా కొట్టటం కష్టంగా ఉంటే వేలుతో పట్టుకొని కొట్టాలి. మొదటి కంకరరాయిపై లబ్బయి'క్ పలకటం ఆపివేయాలి. ప్రతి కంకర రాయిని కొట్టటానికి ముందు ఈ దు'ఆ పఠించాలి.

"బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ ర'గ్‌మన్ లిష్షై'తాని, వరి'దన్ లిర్ర'హ్మాని అల్లాహుమ్మజ్అల్‌హు 'హజ్జన్ వ మబ్‌రూరన్ వ జ'న్‌బన్ మ'గ్‌ఫూరన్ వ స'అయన్ మష్‌కూరన్." -- 'అల్లాహ్ పేరుతో కంకరరాయి కొడుతున్నాను. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, షై'తాన్ నీచ అవమానానికి గురవు గాక! అల్లాహ్ సంతృప్తిచెందుగాక, ఓ అల్లాహ్! 'హజ్జ్‌ను స్వీకరించు, తప్పులను క్షమించు, మా ప్రయత్నాలను గుర్తించు. (నైలుల్ అవ్‌తార్, ఫత్'హుల్ బారీ)

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٦١٨ - [ ١ ] ( صحيح ) (٨٠٥/٢)

عَنْ جَابِرٍ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَرْمِيْ عَلَى رَاحِلَتِهِ يَوْمَ النَّحْرِ وَيَقُوْلُ: "لِتَأْخُذُوْا مَنَاسِكَكُمْ فَإِنِّيْ لَا أَدْرِيْ لَعَلِّيْ لَا أَحُجُّ بَعْدَ حَجَّتِيْ هَذِهِ". رَوَاهُ مُسْلِمٌ.

2618. (1) [2/805-దృఢం]

జాబిర్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను జి'ల్ హిజ్జహ్ 10వ తేదీన తన వాహనంపై కూర్చొని, "కంకర రాళ్ళు కొట్టటం, నానుండి 'హజ్జ్ ఆదేశాలు నేర్చుకోండి, ఎందు కంటే దీని తరువాత వచ్చే సంవత్సరం నేను 'హజ్జ్ చేస్తానో చెయ్యనో, చెప్పలేను," అని అనటం చూసాను.[50] (ముస్లిమ్)

٢٦١٩ - [ ٢ ] ( صحيح ) (٨٠٥/٢)

وَعَنْهُ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم رَمَى الْجَمْرَةَ بِمِثْلِ حَصَى الْخَذْفِ . رَوَاهُ مُسْلِمٌ.

2619. (2) [2/805-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) చిన్న చిన్న కంకర రాళ్ళు విసురుతుండగా నేను చూసాను. (ముస్లిమ్)

٢٦٢٠ - [ ٣ ] ( متفق عليه ) (٨٠٥/٢)

وَعَنْهُ قَالَ: رَمَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم الْجَمْرَةَ يَوْمَ النَّحْرِ ضُحىً. وَأَمَّا بَعْدَ ذَلِكَ فَإِذَا زَالَتِ الشَّمْسُ.

---

50) వివరణ-2618: 10వ తేదీన మినా చేరి జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్‌కు వాహనంపై కూర్చొని రమీ చేయడం ప్రవక్త సాంప్ర దాయం. నిలబడి కూడా చేయవచ్చును.

2620. (3) [2/805-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) యౌము న్న'హర్‌లో చాష్త్ ('దుహా') వేళ రమీచేసారు. ఆ తరువాత దినాల్లో సూర్యుడు వాలిన తర్వాత రమీ చేసారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٢١ - [ ٤ ] ( متفق عليه ) (٢/٨٠٥)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ: أَنَّهُ انْتَهَى إِلَى الْجَمْرَةِ الْكُبْرَى فَجَعَلَ الْبَيْتَ عَنْ يَسَارِهِ وَمَنَى عَنْ يَمِيْنِهِ وَرَمَى بِسَبْعِ حَصَيَاتٍ يُكَبِّرُ مَعَ كُلِّ حَصَاةٍ. ثُمَّ قَالَ: هَكَذَا رَمَى الَّذِيْ أُنْزِلَتْ عَلَيْهِ سُوْرَةُ الْبَقْرَةِ.

2621. (4) [2/805-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: అతను జమ్‌రతుల్ 'ఉఖ్‌బహ్ వద్దకు వెళ్ళి బైతుల్లాహ్ ఎడమ వైపు ఉన్నట్లు, మినా కుడి ప్రక్క ఉన్నట్లు నిలబడి 7 కంకర రాళ్ళు కొట్టారు, కొట్టినపుడు ప్రతి కంకరరాయితో పాటు '*అల్లాహు అక్బర్* ' అని పలికారు. ఆ తరువాత ప్రజలతో, 'సూరహ్ బఖరహ్ అవతరించబడిన వ్యక్తి కూడ అంటే ప్రవక్త (స) కూడా ఈ విధంగానే కంకర రాళ్ళు కొట్టారు,' అని అన్నారు.[51](బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٢٢ - [ ٥ ] ( صحيح ) (٢/٨٠٥)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْإِسْتِجْمَارُ تَوٌّ وَرَمْيُ الْجِمَارِ تَوٌّ وَالسَّعْيُ بَيْنَ الصَّفَا وَالْمَرْوَةِ تَوٌّ وَالطَّوَافُ تَوٌّ وَإِذَا اسْتَجْمَرَ أَحَدُكُمْ فَلْيَسْتَجْمِرْ بِتَوٍّ". رَوَاهُ مُسْلِمٌ.

2622. (5) [2/805-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనాలు, ''మల మూత్ర విసర్జన కోసం బేసి సంఖ్యలో మట్టి పెడ్డలను ఉపయోగించాలి. (3, 5, 7) అదేవిధంగా షై'తాన్‌ను కొట్టడానికి కూడా బేసి కంకరరాళ్ళు ఉపయోగించాలి. (7) అదేవిధంగా సఫా మర్వాల మధ్య సయీ కూడా బేసిసార్లు స'యీ చేయాలి. (7). అదేవిధంగా బైతుల్లాహ్ 'తవాఫ్ కూడా బేసి అంటే 7 సార్లు ప్రదక్షిణలు చేయాలి. అదేవిధంగా మీలో ఎవరైనా ధూపం తీసుకుంటే బేసి సంఖ్యలో తీసువాలి. అంటే (3, 5, 7 సార్లు). (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٦٢٣ - [ ٦ ] ( صحيح ) (٢/٨٠٦)

عَنْ قَدَامَةَ بْنِ عَبْدِ اللهِ بْنِ عَمَّارٍ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صلى الله عليه و سلم يَرْمِي الْجَمْرَةَ يَوْمَ النَّحْرِعَلَى نَاقَةٍ صَهْبَاءَ لَيْسَ ضَرْبٌ وَلَا طَرْدٌ وَلَيْسَ قِيْلُ: إِلَيْكَ إِلَيْكَ. رَوَاهُ الشَّافِعِيُّ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ وَالدَّارِمِيُّ .

2623. (6) [2/806-దృఢం]

ఖుదామహ్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్మార్ (ర) కథనం: నేను ఖుర్బానీ రోజున ప్రవక్త (స)ను 'సహ్‌బా' అంటే ఎరుపు, తెలుపు రంగు ఆడఒంటెపై కూర్చొని కంకరరాళ్ళు కొడు తుండగా చూసాను. అక్కడ జంతువులను కొట్టటం గానీ, తోలటం గానీ, 'ప్రక్కకు జరగండి పిల్లలూ,' అని అనటం గానీ జరగలేదు. (షాఫ'యీ, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్, దారమి,)

٢٦٢٤ - [ ٧ ] ( ضعيف ) (٢/٨٠٦)

وَعَنْ عَائِشَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِنَّمَا جَعَلَ رَمْيُ الْجِمَارِ وَالسَّعْيُ بَيْنَ الصَّفَا وَالْمَرْوَةِ لِإِقَامَةِ ذِكْرِ اللهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ .

2624. (7) [2/805-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: జమ్‌రాత్ ల రమీ మరియు 'సఫా మర్వాల మధ్య స'యీ అల్లాహ్ స్మరణ కోసం నియమించబడ్డాయి. (దారమి, తిర్మిజి' / ప్రామాణికం - దృఢం)

٢٦٢٥ - [ ٨ ] ( لم تتم دراسته ) (٢/٨٠٦)

وَعَنْهَا قَالَتْ: قُلْنَا: يَا رَسُوْلَ اللهِ أَلَا نَبْنِيْ لَكَ بِنَاءً يُظِلُّكَ بِمِنًى؟ قَالَ: "لَا مِنًى مُنَاخُ مَنْ سَبَقَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ .

2625. (8) [2/806-అపరిశోధితం]

'ఆయి'షహ్ (ర) కథనం: మేము ప్రవక్త (స)ను ''ఓ అల్లాహ్ ప్రవక్తా! తమరు విశ్రాంతి తీసుకోవడానికి మినాలో ఏదైన కుటీరం లాంటిది నిర్మిద్దాం.'' అని విన్నవించుకున్నాం. దానికి ప్రవక్త (స) ''వద్దు, మినాలో ముందు వెళ్ళి, తన ఒంటెను కూర్చో

51) వివరణ-2621: ప్రవక్త (స)పై ఖుర్ఆన్ అంతా అవతరించబడింది. సూరహ్ బఖరహ్‌ను ఎందుకు పేర్కొన్నారంటే అందులో 'హజ్ ఆదేశాలు ఉన్నాయి. బైహఖీ ఉల్లేఖనంలో ఇలా ఉంది, ''ప్రవక్త (స) ప్రతి కంకరరాయితో పాటు 'అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్' ఇంకా ''అల్లాహుమ్మజ్‌అల్‌హు 'హజ్జన్ మబ్‌రూరన్ వ జన్‌బన్ మ'గ్‌ఫూరన్ వ 'అమలన్ మష్‌కూరన్,'' అనేవారు.

బెట్టుకున్న వారిదే, ఆచోటు." అంటే మినాలో ఎవరికీ ఏ ప్రత్యేక స్థానం లేదు. అంటే ముందు వెళ్ళి ఎవరు ఎక్కడ విశ్రాంతి తీసుకుంటే ఆ స్థలం వారిదే అవుతుంది." అని ప్రవచించారు. (తిర్మిజి', ఇబ్నె మాజహ్, దారమి)

### మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٦٢٦ - [ ٩ ] ( صحيح ) (٨٠٦/٢)

عَنْ نَافِعٍ قَالَ: إِنَّ ابْنَ عُمَرَ كَانَ يَقِفُ عِنْدَ الْجَمْرَتَيْنِ الْأَوْلَيَيْنِ وُقُوْفًا طَوِيْلًا يُكَبِّرُ اللهَ وَيُسَبِّحُهُ وَيَحْمَدُهُ وَيَدْعُوْ اللهَ وَلَا يَقِفُ عِنْدَ جَمْرَةِ الْعَقَبَةِ. رَوَاهُ مَالِكٌ.

2626. (9) [2/806-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ జమ్రతుల్ ఊలా, జమ్రవుస్తా వద్ద చాలాసేపు వరకు ఆగి '*అల్లాహు అక్బరు సుబ్హానల్లాహ్, అల్ హమ్దులిల్లాహ్,*' అని పలుకుతూ దు'ఆ చేస్తూ ఉండేవారు, జమ్రతుల్ 'ఉఖ్బహ్ వద్ద ఆగేవారు కారు.[52] (మువ'త్తా ఇమామ్ మాలిక్)

=====

## ٧- بَابُ الْهَدْيِ

## 7. ఖుర్బానీ జంతువుల విషయాలు

'హజ్జ్‌లో 'హాజీ తన వెంట తీసుకొని వెళ్ళే జంతువును హదీ అంటారు. ఇవి మూడు రకాలు. 1. మేక, గొర్రె, పొట్టేలు, 2. ఆవు, ఎద్దు, గేదె, 3. ఒంటె. కనిష్ట పరిమితి మేక. అత్యధిక పరిమితి ఒంటె. ఖుర్బానీ జంతువుకు చెందిన మాంసం నిరుపేదలకు ఇవ్వటం ఉత్తమం. తమత్తు'ఉ ఖిరాన్‌కు చెందిన మాంసం అయితే దాన్నుండి కొంతమాంసం తీసుకోవచ్చును . దాని ప్రేగులను, చర్మాన్ని పేదల్లో దానం చేసివేయాలి. హదీ చిహ్నంగా ఒంటె మెడలో చెప్పుల హారం వేయడం ప్రవక్తసాంప్రదాయం. దీన్ని తఖ్లీద్ అంటారు. అయితే షి'ఆర్ చేయడం కూడా ప్రవక్త సాంప్రదాయమే. అంటే ఖుర్బానీ ఒంటె కుడి భుజం చర్మాన్ని చీల్చి వేయడం మాంసం తెగిపోకుండా జాగ్రత్తపడాలి. ఒకవేళ హదీ జంతువు మార్గం మధ్యలో మరణ సమయం ఆసన్న మయితే దాన్ని అక్కడే జి'బ'హ్ చేయాలి. దాని రక్తంతో హారాన్ని రంగరించాలి. దాని శిఖరంపై చిహ్నంగా ఏదైనా తగిలించాలి. ధనవంతులు దాన్నుండి ఏమీ తినకుండా ఉండటానికి. ఎందు కంటే ఇది పేదవారి హక్కు. వీటన్నిటి గురించి క్రింద 'హదీసు'ల్లో పేర్కొనడం జరిగింది.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٦٢٧ - [ ١ ] ( صحيح ) (٨٠٧/٢)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِذِيْ الْحُلَيْفَةِ ثُمَّ دَعَا بِنَاقَتِهِ فَأَشْعَرَهَا فِيْ صَفْحَةِ سِنَامِهَا الْأَيْمَنِ وَسَلَتَ الدَّمَ عَنْهَا وَقَلَّدَهَا نَعْلَيْنِ ثُمَّ رَكِبَ رَاحِلَتَهُ فَلَمَّا اسْتَوَتْ بِهِ عَلَى الْبَيْدَاءِ أَهَلَّ بِالْحَجِّ. رَوَاهُ مُسْلِمٌ.

2627. (1) [2/807-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) 'హజ్జ్‌కు వెళుతూ జు'ల్ 'హులైఫహ్‌లో "జుహ్ర్ నమా'జు చదివారు. ఆ తరు వాత తన ఖుర్బానీ జంతువును తెప్పించారు. చిహ్నంగా దాని వీపుపై కుడివైపు ఒక మూల కొంత చీల్చారు. ఆ రక్తం అక్కడే తుడిచి వేసారు. ఇంకా దానిమెడలో చెప్పుల హారాన్ని వేసారు. ఆ తరువాత తన వాహనంపై కూర్చున్నారు. ఆయన ఒంటె ఆయన్ను తీసుకొని బైదా' చేరగానే ప్రవక్త (స) లబ్బ యిక్ అని బిగ్గరగా పలకసాగారు.[53] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٢٨ - [ ٢ ] ( متفق عليه ) (٨٠٧/٢)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أَهْدَى النَّبِيُّ صلى الله عليه وسلم مَرَّةً إِلَى الْبَيْتِ غَنَمًا فَقَلَّدَهَا.

---

52) వివరణ-2626: అంటే జమ్రతుల్ 'ఊలా మరియు జమ్రతుల్ వుస్తాపై కంకరరాళ్ళు కొట్టిన తర్వాత 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) చాలాసేపు వరకు ఆగి దు'ఆ, దైవస్మరణ చేసేవారు. కొందరు సూరహ్ బఖరహ్ పఠించినంతసేపు ఆగాలని అభిప్రాయ పడుతున్నారు. మరికొందరు కాళ్ళువాచి పోయే వరకు నిలబడేవారు.

53) వివరణ-2627: జు'ల్'హులైఫహ్ ఒక ప్రదేశం పేరు. ఇది మదీనహ్ కు సమీపంలో ఉంది. మదీనహ్ వైపు నుండి వచ్చే వారికి ఇదే ఇహ్రామ్ ధరించే స్థానం. ప్రవక్త (స) 'హజ్‌కు వెళుతూ ఇక్కడ ఆగారు. "జుహ్ర్ నమా'జు చదివారు. ఇంకా తన ఖుర్బానీ జంతువుకు షి'ఆర్ చేసారు. ఇంకా దాని మెడలో హారం వేసారు. ఇది ఖుర్బానీ జంతువని అందరూ తెలుసుకోవడానికి, దానికి హాని తలపెట్టకుండా ఉండటానికి షి'ఆర్ చేయడం, హారం వేయడం ప్రవక్త (స) సాంప్రదాయం.